క్లుప్తంగా

వైభవంగా పోలేరమ్మ పొంగళ్లు



పోలేరమ్మకు ప్రత్యేకపూజలు

ఉలవపాడు: మండల కేంద్రమైన ఉలవపాడులో పోలేరమ్మ పొంగళ్లు వైభవంగా జరుగుతున్నాయి. పొంగళ్లలో భాగంగా బుధవారం ఘట్టం ఎత్తు కార్యక్రమం నిర్వహించారు. ఆలయం వద్ద అమ్మవారికి పూజలు చేశారు. బొమ్మ గీసి ఆ ఘట్టం వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వృద్ధులకు కంటి పరీక్షలు



ఉలవపాడులో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఉలవపాడు: వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ జనరల్ స్కూల్‌లో బుధవారం వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి వైద్యులు మురళీకృష్ణారెడ్డి వైద్య పరీక్షలు నిర్వహించారు. 60 ఏళ్లు దాటిన 210 మందికి వైద్య పరీక్షలు చేసి అందులో 178 మందికి కళ్లజోళ్లు అవసరమని గుర్తించారు. నలుగురికి శస్త్ర చికిత్సలు అవసరమని నిర్ధారించారు. ఎంఎల్‌హెచ్‌పీ దివ్యత, ఆరోగ్య కార్యకర్తలు ఆల్తాఫ్, పద్మ పాల్గొన్నారు.

8 మంది జూదరుల అరెస్టు



పోలీసుల అదుపులో జూదరులు

వలేటివారిపాలెం: మండలంలోని అంకభూపాలపురం శివారులో కోడి పందేల శిబిరంపై దాడి చేసి 8 మంది జూదరులను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.36,100 నగదు, రెండు కోళ్లను స్వాధీనం చేసుకున్నారు. జూదరులను కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్సై మహేంద్రనాయక్ తెలిపారు.

విద్యా సామగ్రి, ఆట వస్తువుల పంపిణీ



విద్యార్థులకు సామగ్రి, ఆట వస్తువులు అందజేస్తున్న చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: మంద్రు ప్రవీణ్‌కుమార్ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం తుమ్మగుంట అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు విద్యా సామగ్రి, ఆట వస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, హెచ్ఎం ప్రభాకర్‌రావు, సచివాలయ కార్యదర్శి శ్రీనివాసరావు, టీచర్ మాలకొండయ్య, జీఎస్అండ్‌జీ డీకే ఫౌండేషన్ చైర్మన్ గంధం సామ్యూల్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరక్టర్ రమేష్‌బాబు, నవకుమార్, కేజీయా తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి



మాట్లాడుతున్న ఏఓ కృష్ణారావు

హనుమంతునిపాడు: ఇళ్ల నిర్మాణాల పనులు వేగవంతం చేసి త్వరతగతిన పూర్తి చేయాలని ఏఓ క్రిష్ణారావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిసెంట్లు, వీఆర్‌ఓలు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి అవాజ్ యోజన కింద 531 ఇళ్లు మంజూరు కాగా వాటిలో 259 మంది లబ్ధిదారులు ఇంకా పనులు ప్రారంభించలేదన్నారు. బిల్లుల్లో జాప్యం లేకుండా లబ్ధిదారులకు అందేట్లు చూడాలన్నారు. హౌసింగ్ ఏఈ కొండయ్య పాల్గొన్నారు.

అదుపులో గ్రానైట్ లారీ

బల్లికురవ: పర్మిట్ లేకుండా అక్రమంగా తరలిస్తున్న గ్రానైట్ లారీని బుధవారం మైన్స్ ఆర్ఐ రాజు అదుపులోకి తీసుకున్నారు. స్థానిక ఈర్ల కొండ నుంచి వేమవరం జంక్షన్ వైపు పర్మిట్ లేకుండా అక్రమంగా వెళుతున్న లారీని అదుపులోకిసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. పర్మిట్ లేకుండ గ్రానైట్ మీటరు, ముడిరాళ్లు, శ్లాబులు తరలించటం చట్టరీత్యా నేరమని ఆర్ఐ హెచ్చరించారు.

పనితీరులో మార్పు రావాలి



వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మానుగుంట

కందుకూరు: ఐసీడీఎస్ ఉద్యోగులు, అంగన్‌వాడీ కార్యకర్తల పనితీరులో మార్పు రావాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ లక్ష్యాలు సాధించేలా ఈ వ్యవస్థల పనితీరు మెరుగుపడాలని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి సూచించారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం కింద బుధవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో జరిగిన పౌష్టికాహార కిట్ల పంపిణీలో ఆయన మాట్లాడారు. క్షేత్ర స్థాయిలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఎదుర్కొనే ఇబ్బందులపై తనకు అవగాహన ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ ఏవిధంగా ఉందో బహిరంగ రహస్యమేనని, దీనికి బాధ్యులు ఎవరో ప్రతి కార్యకర్త ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. ప్రధానంగా ఈ వ్యవస్థలో గ్రూపులను ప్రోత్సహించే ప్రసక్తే లేదని, అటువంటి తగాదాలతో తనకు వద్దకు రావద్దని హెచ్చరించారు. ఐసీడీఎస్‌లో పనిచేసే అధికారులు కూడా ఇటువంటి వ్యవస్థలను ప్రోత్సహిస్తున్నారని, కేంద్రాల్లో జరుగుతున్న వాస్తవాలను, తప్పులను సరిదిద్దలేకపోతున్నారని వివరించారు. ఇటీవల ఓ అంగన్‌వాడీ కార్యకర్త విదేశాల పర్యటనకు వెళ్లిందని, కానీ డాక్టర్ మాత్రం ఆమె వెన్నునొప్పితో ఇంట్లో పడుకుని ఉన్నట్లు సర్టిఫికెట్ ఇచ్చారని, సీడీపీఓలకు ఈ విషయం తెలిసినా చర్యలు తీసుకోకపోగా ప్రోత్సహించడం బాధాకరమైన విషయమన్నారు. ఇటువంటి విషయాలు తన దృష్టికి వచ్చి ప్రశ్నించినప్పుడు ఏ ఒక్కరూ వాస్తవాలు చెప్పడం లేదని, అంతా బాగుందని సమర్థించుకుంటున్నారన్నారు. కానీ ఇది సరైన విధానం కాదని హెచ్చరించారు. అలాగే గడపగడపకు తిరుగూ ఓ అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి చేసి రికార్డులను పరిశీలించినప్పుడు నెల రోజులుగా ముందుగానే కోడిగుడ్లు ఇచ్చినట్లు నమోదు చేసి ఉండడం ఆశ్చర్యం కలిగించిందని చెప్పారు. కార్యకర్తల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందని హితబోధ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసి తప్పులను సరిద్దాల్సిన సెక్టార్ సూపర్‌వైజర్లు కేంద్రాలను తనిఖీ చేయడం లేదని, సెక్టార్ మీటింగ్‌లు పెట్టి తనిఖీ చేసినట్లు రికార్డుల్లో నమోదు చేస్తున్నారని వివరించారు. ఇటువంటి తప్పులు చేసే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలి

బాలింతలు, తల్లులు, పిల్లలు ఎవరూ పౌష్టికాహార లోపంతో బాధపడకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కింద పౌష్టికాహార కిట్లను పంపిణీ చేస్తుంది. వాటిని అర్హులైన వారికి చేర్చడంలో నిర్లక్ష్యం తగదన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలన్నారు. కార్యకర్తలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని, భవిష్యత్ తరాలను తీర్చిద్దడంలో ప్రధాన పాత్ర పోషించాలని సూచించారు. సీడీపీఓ కె.షర్మిష్టా ప్రకాశం, డీఎల్‌డీఓ పద్మావతి, ఎంపీడీఓ విజయశేఖర్, సీఐ నఫీజ్‌భాష, సూపర్‌వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



కొండముదుసుపాలెంలో కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ ఇంటూరి సుశీల



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ చెంచమ్మ



పామూరులో తల్లిపాల ఆవశ్యకతపై వివరిస్తున్న సూపర్‌వైజర్ గోళ్ల పద్మజ

కందుకూరు రూరల్: వైఎస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహారంలో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఎంపీపీ ఇంటూరి సుశీల అన్నారు. మండలంలోని కొండముదుసుపాలెం సచివాలయం, ఓగూరులోని అల్లంవారిపాలెం అంగన్‌వాడీ కేంద్రం, మాచవరం కొండ వద్ద తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండముదుసుపాలెంలో పాల్గొన్ని ఎంపీపీ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యకరమన్నారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణలో అందిస్తున్న ఆహారం చాలా మంచిదని దాని కచ్చితంగా తీసుకోవాలన్నారు. అల్లంవారిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో జెడ్పీటీసీ తొట్టెపూడి అనసూర్య మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న ఆహారం తల్లులు, పిల్లలు తప్పక తీసుకోవాలన్నారు. సూపర్‌వైజర్ ప్రభావతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ఉలవపాడు: వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమంలో భాగంగా ఇంటి వద్దకే పోషకాహారం అందించనున్నట్లు ఎంపీడీఓ చెంచమ్మ అన్నారు. ఉలవపాడులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు కేంద్రానికి రావడానికి ఇబ్బందులు పడుతున్నారని గమనించిన ప్రభుత్వం వారి ఇంటి వద్దకే బియ్యం, కందిపప్పు, నూనె, కోడిగుడ్లు, పాలు, చిక్కీలు, రాగి పిండి, అటుకులు, బెల్లం, ఖర్జూరం వైఎస్సార్ కిట్‌గా అందిస్తున్నట్లు తెలిపారు. ఎంపీపీ వాయల మస్తానమ్మ, సీడీపీఓ విజయకుమారి, సర్పంచ్ నాగలక్ష్మి, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఇందిరావతి పాల్గొన్నారు.

పామూరు: తల్లిపాలు బిడ్డకు ప్రాణాధారమని ప్రతిబాలింత శిశువుకు ముర్రుపాలు పట్టించడం వల్ల వ్యాధినిరోధకశక్తి పెరుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గోళ్ల పద్మజ అన్నారు. మండల కేంద్రమైన పామూరు కరెంట్‌ఆఫీస్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కార్యకర్త షేక్.రమీజాన్, కొండమ్మ పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలకు అండగా ప్రభుత్వం



పొన్నలూరులో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు

పొన్నలూరు: గ్రామాల్లోని గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తూ ప్రభుత్వం వారికి అండగా నిలుస్తోందని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. పొన్నలూరులోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, బాలింతలకు బుధవారం పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా గ్రామాల్లోని గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా నాణ్యమైన బియ్యం 3 కేజీల ప్యాకెట్, కేజీ కందిపప్పు, అరకేజీ ఆయిల్, 25 గుడ్లు, 5 లీటర్ల పాలు తదితర నిత్యావసర వస్తువులను నెలకోసారి ఇంటి వద్దకే అందిస్తోందన్నారు. కార్యక్రమంలో చుండి ఏసుబాబు, చుండి నవీన్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి



జాబ్‌మేళా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కొండపి ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు తదితరులు

కొండపి: సింగరాయకొండ జూనియర్ కళాశాలలో ఈ నెల 4వ తేదీన ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్తంగా నిర్వహించే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ సీపీ కొండపి ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు సూచించారు. పదో తరగతి నుంచి పీజీ వరకు చదివిన, 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయసున్న యువతీ యువకులు అర్హులని స్పష్టం చేశారు. బుధవారం జాబ్‌మైళా పోస్టర్‌ను ఆవిష్కరించారు. 15 కంపెనీలతో కొండపి ఇన్‌చార్జి అశోక్‌బాబు సహకారంతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జాబ్‌మేళా బాధ్యులు బి.శ్రీనివాస్, ఎస్‌కే భాషా తెలిపారు.

వివరాలకు 8008986256, 8125215216ను సంప్రదించాలని సూచించారు.

అకస్మాత్తుగా వ్యక్తి మృతి



గుడిమెట్లపై కుప్పకూలి చనిపోయిన వెంకటేశ్వర్లు

కందుకూరు: అప్పటి వరకు నలుగురితో సంభాషిస్తున్న వ్యక్తి ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. ఏమైందని పక్కన వాళ్లు తేరుకుని చూసేలోపే ప్రాణాలు పోయాయి. ఈ సంఘటన బుధవారం పట్టణంలోని అంబేద్కర్ బొమ్మ సెంటర్‌లో ఈతముక్కలమ్మగుడి వద్ద జరిగింది. వలేటివారిపాలెం మండలం పోలినేనిపాలెంకు చెందిన గుండ్లపనేని వెంకటేశ్వర్లు(36) అనే యువకుడు అవివాహితుడు. ఆధ్యాత్మిక చింతనలో అధికంగా గడుపుతూ ఉంటాడు. అప్పుడప్పుడు కందుకూరు పట్టణానికి వచ్చి సాయంత్రానికి ఇంటికి చేరుతుంటాడు. ఈ క్రమంలో బుధవారం కందుకూరు వచ్చిన వెంకటేశ్వర్లు ఈతముక్కలమ్మ గుడి వద్ద మంచినీళ్లు తాగి అక్కడ కూర్చున్నాడు. ఇంతలోనే అక్కడే కుప్పకూలి చనిపోయాడు. సమాచారం అందుకున్న పట్టణ ఎస్సై హనీఫ్ మృతదేహాన్ని పరిశీలించి బంధువులకు సమాచారం ఇచ్చాడు. దీంతో బంధువులు వచ్చి వెంకటేశ్వర్లు మృతదేహాన్ని తీసుకుని వెళ్లారు.

రెండు బైకుల ఢీ.. ఇద్దరికి గాయాలు

పెద్దారవీడు: రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొట్టుకోవడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మండల కేంద్రం పెద్దారవీడు ఆర్టీసీ బస్టాండ్ వద్ద బుధవారం సాయంత్రం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. దోర్నాల పట్టణానికి చెందిన కోటపాటి బ్రహ్మయ్య ద్విచక్ర వాహనంపై మార్కాపురం వైపు వెళ్తున్నాడు. మార్కాపురం నుంచి పెద్దారవీడు చెంచుగూడేనికి మండ్లా చిన్నగురవయ్య ద్విచక్ర వాహనంపై వస్తున్నాడు. పెద్దారవీడు ఆర్టీసీ బస్టాండ్ వద్దకు రాగానే రెండు ద్విచక వాహనాలు ఢీకొట్టుకోవడంతో కోటపాటి బ్రహ్మయ్య, చిన్నగురవయ్యకు గాయాలయ్యాయి. స్థానికులు 108కు ఫోన్ చేయగా అంబులెన్స్ సిబ్బంది వచ్చి క్షతగాత్రులను మార్కాపురం జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. స్థానికులు మాట్లాడుతూ ఆర్అండ్‌బీ అధికారులు నూతనంగా రహదారి నిర్మించారని, స్పీడ్ బ్రేకర్లు వేయక పోవడంతో తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇరువర్గాలపై కేసు నమోదు

సింగరాయకొండ: మండలంలోని సోమరాజుపల్లి పంచాయతీ టీపీ నగర్‌లో ఓ స్థలానికి సంబంధించి ఆర్థిక లావాదేవీల విషయంలో బుధవారం శీలం రామకోటి బాబు, యన్నాబత్తిన కార్తీక్ వర్గాలు ఘర్షణపడ్డాయి. ఇరువర్గాల వారు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై టి.శ్రీరామ్ వివరించారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు



భూమిలో హద్దులు తీయిస్తున్న కమిషనర్ నారాయణరావు

కనిగిరి రూరల్: మున్సిపాలిటీలోని ప్రభుత్వ, వాగు పోరంబోకు భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కమిషనర్ డీవీఎస్ నారాయణరావు అన్నారు. ఆర్ఎస్ఆర్ ప్రకారం భూమి స్వభావం 894 సర్వే నంబర్ వాగుగా ఉందన్నారు. గతంలో ఆక్రమణకు గురి కావడంతో వెంటనే ఆక్రమణ తొలగించామన్నారు. ప్రభుత్వ వాగు పొరంబోగు స్థలంలో క్రయ విక్రయాలు జరుపరాదని, ఎవరూ కొనరాదని తెలిపారు. కనిగిరి- పాదిలి రోడ్డులోని సూరాపాపిరెడ్డి నగర్‌లో ఉన్న సర్వే నంబర్ 894ను ప్రభుత్వ వాగుపోరం బోకు స్థలంలో ప్రభుత్వ భూమిగా సూచిస్తూ బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. ఎవరైనా ఆక్రమణలకు పాల్పడితే చట్టరిత్య చర్యలుంటాయన్నారు.

అనుమతి మేరకే పొగాకు సాగు చేయాలి



వేలంలో పాల్గొన్న వ్యాపారులు

టంగుటూరు: పొగాకు అనుమతిచిన పరిమాణం మేరకే రైతులు పొగాకు సాగు చేయాలని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక వేలం కేంద్రంలో బుధవారం రైతులతో ఆయన మాట్లాడుతూ.. రైతులు అధిక ధరలకు బ్యార్నీలు, పొలాలు కౌలుకు తీసుకోరాదన్నారు. స్థానిక పొగాకు వేలం కేంద్రంలో ఆలకూరపాడు, పాలేటిపాడు, జయవరం, అనంతవరం, రావివారిపాలెం గ్రామాల రైతులు 1123 బేళ్లను వేలానికి తీసుకురాగా వాటిలో 1096 కొనుగోలయ్యాయి. గరిష్ట ధర రూ.270, కనిష్ట ధర రూ.160, సరాసరి రూ.257.64 ధర పలికిందని నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

5న వైఏ మహిళా డిగ్రీ కాలేజీలో జాబ్‌మేళా

చీరాల అర్బన్: పట్టణంలో వైఏ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో శనివారం జవహర్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సీహెచ్ రమణమ్మ బుధవారం తెలిపారు. అనకాపల్లి జిల్లాలోని ఫైజర్ హెల్త్ కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో టీం మెంబర్ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. మహిళా అభ్యర్థులకు మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ పాసైన వారు అర్హులని, 18-20 సంవత్సరాల్లోపు వయస్సు ఉన్న వారు టెన్త్, ఇంటర్ ఒరిజినల్ సర్టిఫికెట్ల జెరాక్స్ తీసుకుని రావాలన్నారు. ఇంటర్వ్యూ, మెడికల్ టెస్ట్ ద్వారా ఎంపిక జరుగుతుందని జేకేసీ మెంటార్ ఎస్వీ సుబ్బారెడ్డి తెలిపారు.

ఉపాధి హామీ పనులపై సమీక్ష



ఉపాధి పనులపై సమీక్షలో మాట్లాడుతున్న ఏపీడీ

గుడ్లూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులపై డ్వామా ఏపీడీ సంజీవరావు బుధవారం టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీలందరికీ 100 రోజులు పనులు కల్పించేలా ఫీల్డు అసిస్టెంట్లు చూడాలన్నారు. పనులు జరుగుతున్న ప్రదేశాల్లో కూలీలకు ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించాలన్నారు. రూ.270 కూలి పడేలా పనులు చేయించాలన్నారు. పనులకు రాని ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు అవగాహన కల్పించి వారు పనులకు వచ్చేల చూడాలన్నారు. ఎంపీడీఓ చంద్రసేన్, ఏపీఓ రామాంజనేయులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి



బాలింతలు, గర్భిణులకు చీరలు అందిస్తున్న కొండపి ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు

కొండపి: మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం తగిన కృషి చేస్తోందని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. స్థానిక మండల కార్యాలయం ఆవరణలోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో బుధవారం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన సరుకులను ఇంటికి అందించడం మహిళల అభ్యున్నతిపై సీఎం జగనన్నకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ కింద నెలకు ఒకసారి మూడు కిలోలు బియ్యం, 2 కేజీల రాగిపిండి, కేజీ అటుకులు, పావు కిలో బెల్లం, చిక్కీ, డ్రైఫ్రూట్స్, కేజీ కందిపప్పు, అరలీటరు నూనె, 25 కోడిగుడ్లు, 5 లీటర్ల పాలు ఇచ్చే నిత్యవసర వస్తువులు అందించడం సంతోషకరమైన విషయమన్నారు. ఆరు మండలాల నుంచి హాజరైన గర్భిణులు, బాలింతలకు వరికూటి అశోక్‌బాబు సతీమణి వరికూటి లక్ష్మీ పసుపు కుంకుమ కింద అందించిన చీరలను వరికూటి అశోక్‌బాబు స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర సహాయకార్యదర్శి డాకా పిచ్చిరెడ్డి, సచివాలయ కన్వీనర్ గొట్టిపాటి మురళి, ఆరికట్ల కోట్లింగయ్య, ఆరికట్ల హరినారాయణ, జరుగుమల్లి మాజీ పార్టీ కన్వీనర్ జి. శ్రీనివాసరావు, కొండపి ఐసీడీఎస్ సీడీపీఓ మాధవీలత, టంగుటూరు సీడీపీఓ సీహెచ్ మల్లేశ్వరి, సూపర్‌వైజర్లు విక్టోరియారాణి, రమాదేవి, సుచరిత, షేక్ సైదాబి, భారతి, నాగలక్ష్మి, కుసుమ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

60 శాతం ఓటర్ల వెరిఫికేషన్ పూర్తి

కందుకూరు: నియోజకవర్గంలో ఇప్పటి వరకు 60 శాతం ఓటర్ల వెరిఫికేషన్ పూర్తి చేసినట్లు సబ్‌కలెక్టర్ ఎస్ఎస్ శోభిక తెలిపారు. స్థానిక కార్యాలయంలో బుధవారం ఆమె రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో 2,21,246 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 1,11,269 మంది ఓటర్ల వెరిఫికేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. మిగిలిన వారి సర్వే కూడా ప్రస్తుతం కొనసాగుతుందని తెలిపారు. బీఎల్‌ఓలు ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ వెరిఫికేషన్‌లో పాల్గొంటున్నారని చెప్పారు. ప్రధానంగా రెండు చోట్ల ఓటు ఉన్నా, విదేశాల్లో ఉంటున్న వారి ఓట్ల విషయంలో ఎన్నికల సంఘం కొన్ని మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. ఈ మార్గదర్శకాల ప్రకారం బీఎల్‌ఓలు ఓటర్ వెరిఫికేషన్ చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఓటర్ల వెరిఫికేషన్ ప్రక్రియను ప్రతి బీఎల్‌ఓ కచ్చితంగా డోర్ టు డోర్ నిర్వహించాల్సిందేనని అభ్యంతరాలు ఉంటే నమోదు చేస్తున్నామన్నారు. ఓటర్ల జాబితాను పక్కాగా రూపొందించేందుకు నిబంధనలు పాటించాలన్నారు. రాజకీయ పార్టీలకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావచ్చునని వివరించారు. ఓటర్ల వెరిఫికేషన్‌కు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

వలంటీర్‌పై ఆరోపణలు అవాస్తవం

- గ్రామంలో విచారణ చేపట్టిన డీపీఎం, ఎంపీడీఓ



కందుర్లవారిపల్లెలో పింఛన్‌దారులను విచారిస్తున్న అధికారులు

పామూరు: మండలంలోని పడమటి కట్టకిందపల్లె పంచాయతీ కందుర్లవారిపల్లె వలంటీర్ రాచగొర్ల గురుప్రసాద్‌పై పత్రికల్లో వచ్చిన వార్తలు అవాస్తవాలని డీఆర్‌డీఏ డీపీఎం జి.వరప్రసాద్, ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు అన్నారు. కందుర్లవారిపల్లె వలంటీర్ రాచగొర్ల గురుప్రసాద్ బెంగుళూరులో ఉంటాడని ఆయన స్థానంలో అతని సోదరుడు గురుస్వామి ప్లాస్టిక్ తంబ్ చేయించుకుని పింఛన్లు పంపిణీ చేస్తున్నాడని వార్తలు రావడంతో దీనిపై ఒంగోలు డీఆర్‌డీఏ డీపీఎం జి.వరప్రసాద్, ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు గ్రామంలో విచారించారు. ఈ సందర్భంగా పింఛన్‌దారులు తమకు వలంటీర్ గురుప్రసాదే పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారన్నారు. కాగా ఈ నెల ఒకటో తేదీ మంగళవారం ఇద్దరికి పింఛన్ ఇచ్చానని, సర్వర్ పనిచేయకపోవడంతో పనిమీద బయటకు వెళ్లానని వలంటీర్ తెలిపాడు. అయితే పింఛన్ల పంపిణీ రోజున సమాచారం ఇవ్వకుండా వెళ్లినందుకు వలంటీర్‌కు షోకాజ్ నోటీసు ఇస్తున్నట్లు, భవిష్యత్‌లో సమాచారం లేకుండా బయటకు వెళితే చర్యలు తప్పవన్నారు. విచారణలో సచివాలయ కార్యదర్శి జాని ఉన్నారు.

ముక్కోడిపాలెంలో కాఫీ విత్ గృహసారథి



కాలనీవాసులతో మాట్లాడుతున్న అశోక్‌బాబు

కొండపి: కొండపి పంచాయతీ ముక్కోడిపాలెం గ్రామంలో కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు బుధవారం కాఫీవిత్ గృహసారథి కార్యక్రమంలో పాల్గొన్నారు. ముక్కోడిపాలెం గ్రామంలో గృహసారథి కడియం బాలకృష్ణ నివాసాన్ని సందర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కాలనీవాసులు సమస్యలు వలంటీర్ల సహకారం తీసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. కమ్యూనిటీ భవనం మరమత్తులు చేయించాలని స్థానికులు కోరగా సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ గొట్టిపాటి మురళి, ఆరికట్ల కోట్లింగయ్య, పోకూరి కోటేశ్వరరావు, నరాల చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు.